
వివరాలు లోపలి పేజీల్లో...

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 01, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

# నేలకొరుగుతున్న.. అగ్రనేతలు

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

**చర్ల : మార్చి 31,(ప్రభాతవార్త) :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుపడుతున్నాయి.భద్రాతా బలగాలు మావో అగ్రనేతలే లక్షంగా చేసుకొని విశృత కూబింబ్ చేపడుతున్నాయి. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. ఈ ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్నారు.. గడిచిన మూడు నెలల వ్యవధిలో కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు డివిజన్ కమిటీ సభ్యులు మృత్యువాత పడ్డారు.

2 లో..









దండకారణ్య సబ్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక మృతి

ఈమె పై 45 లక్షల రివార్డు

ఛత్తీస్‌గఢ్‌లో 25 లక్షలు, తెలంగాణాలో 20 లక్షల రివార్డు

స్వస్థలం జనగామ జిల్లా కడవెండి గ్రామం

## ఉస్మానియాలో నిర్బంధ ఆంక్షలు ఎత్తేయాలి

మావోయిస్టు రాష్ట్ర నేత జగన్

8 లో..

# పండుగపూట.. విషాదం

## చెరువులో పడి తండ్రి, కొడుకు మృతి

**బోనకల్ మార్చి 31 ప్రభాతవార్త**

రంజాన్ పండుగ పూట విషాదం చోటుచేసుకుంది. చెరువు వద్దకు గేదెలను తోలుకొని వెళ్లి చెరువులో పడి తండ్రి మృతి చెందగా ఆయనను కాపాడేందుకు వెళ్లి కొడుకు సైతం మృత్యువాత పడిన ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పవిత్ర రంజాన్ రోజున ముస్లిం కుటుంబంలో విషాదాన్ని నింపిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో ఉన్న





2వ పేజీలో...



ఆళ్లపాడు గ్రామంలో ఘటన



2వ పేజీలో...

బొగ్గు గనులు తనిఖీ చేసిన సింగరేణి సీఎండి..

సింగరేణిలోనే అత్యధిక ఉత్పత్తి

114 లక్షల టన్నులు సాధించిన సత్తుపల్లి ఓసి...

ఉద్యోగులు అధికారులు కార్మికులను అభినందించిన సీఎండి

# ఏరియాలో నూరు శాతం.. బొగ్గు ఉత్పత్తి

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ (ఐ ఆర్ ఎస్ ) డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు సోమవారం కొత్తగూడెం ఏరియాలో గనుల ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. దీనిలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్. ఓసి లో పర్యటించి ముందుగా జె.వి.ఆర్. ఓసి వ్యూ

## రూ.3.46 కోట్ల వ్యయంతో నూతన నర్సింగ్ కాలేజీ నిర్మాణం

5వ పేజీలో...



- వైద్య రంగంలో నర్సుల పాత్ర చాలా గొప్పది
- నూతన బిల్డింగ్‌ను ప్రారంభించిన సింగరేణి సీఎండీ బలరాం

# నేలకొరుగుతున్న అగ్రనేతలు

(మొదటి పేజీ తరువాయి..)

అబూజ్ మఢ్ దండకారణ్య లక్ష్యంగా చేసుకొని భద్రతా బలగాలు ముందుకు సాగుతుండటంలో ఆ ప్రాంతం యుద్ధవాతావరణాన్ని తలపిస్తుంది. భద్రతా బలగాలు దూకుడుకు మావోలు ఏం చెయ్యాలో పాలుపోని స్థితిలో సేఫ్‌గా తలదాచుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను నిఘా వర్గాలు పసిగట్టి అదిశగా అడుగులు వేస్తుండటంలో ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నారు. తాజా గా మావోయిస్టు అగ్రనాయకురాలు రేణుక మృతిచెందడం పార్టీ మరో అగ్రనాయకురాలిని కోల్పోయింది. దంతెవాడ బీజాపూర్ సరిహద్దులోని గీదం భైరంఘడ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని నెల్గోడ ఆకేలి బెల్నార్ అటవి ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారని నీఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ సిఆర్పీఎఫ్ సోమవారం బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోల స్థావరాన్ని గుర్తించిన భద్రతా బలగాలు కాల్పులు జరపారు.భద్రతా బలగాల కాల్పుల నుండి తేరుకున్న మావోలు విధిగా కాల్పులు జరపడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు పెద్ద ఎత్తున జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్ర నాయకురాలు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక ఆలియాస్ సరస్వతి మృతిచెందినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ తెలిపారు.ఎన్ కౌంటర్ ప్రాంతంలో ఇన్సాస్ రైఫిల్ తోపాటు ఇతర ఆయుధ మందుగుండి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.2025 మార్చి 31 వరకు 119 మంది మావోయిస్టులు మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు. రేణుక ప్రస్థానం.. దండకారణ్యంలోని అడవి ప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు గుమ్మడివెల్లి రేణుక ఆలియాస్ సరస్వతి ఆలియాస్ భాను మృతిచెందింది.ఆమె తండ్రి స్వస్థలం వరంగల్ ప్రస్తుత (జనగామ) జిల్లా దేవరుప్పల్ మండలం కడవెండి గ్రామానికి చెందిన గుమ్మడి వెల్లి సమ్మయ్య వృత్తిరిత్యా ఉపాధ్యాయిడు ఆయనకు ముగ్గరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు.సోదరుడు రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఓ స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా పని చేసి ప్రస్తుతం డిల్లీలోని బిబిసి ( తెలుగు )లో జర్నలీస్టుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ముగ్గరిలో రేణుక కూడా ఎల్ ఎల్ బి పూర్తిచేసి ( తిరుపతి )లో న్యాయవాది వృత్తి చేస్తూ మగిళా సంఘాంలో పనిచేస్తూ ఉద్యమం పట్ల ఆకర్షితురాలై అప్పటి ఇప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అలిపిరి ఘటన అనంతరం పూర్తిస్థాయిలో ఉద్యమంలోకి వెళ్లింది.1996 లో పార్టీలో చేరిన ఆమె కొంతకాలం మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కృష్ణతో పనిచేసింది. 2003 డివిజన్ కమిటీ సభ్యురాలిగా 2006 సౌత్ బస్తర్ దిదిలీ దుల్లా దాదా ఆలియాస్ ఆనంద్ తో కొంతకాలం పనిచేసి 2013 లో మాఢ్ ఏరియాకు వచ్చి మావో అగ్రనేత రామన్నతో పనిచేసింది. 2020లో కరోనా కారణంగా రామన్న మృతిచెందటంతో దీరీలీడ్రీలీ సెంట్రల్ రీజనల్ బ్యూరో ( సిఆర్ బి) ప్రెస్ టీం ఇంచార్జీగా నియమితురాలైంది. నక్సల్స్ సంస్థ తరుపున ప్రకటనలు జారీచేస్తూ ప్రభాత్ పీపుల్స్ మార్చ్ మహిళా మార్గం అవామి పోడియారో పోల్లో ఝంకార్ సంఘర్షర్ మహిళా పితూరి మిడంగూర్ భూమ్కర్ సందేశ్ వంటి వివిధ పత్రికలను ముద్రించి ప్రచురించింది. ఉద్యమంలో ఉండగా మావోయిస్టు నేత ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుంది. సంతోష్ రెడ్డి ఎన్ కౌంటర్ లో చనిపోయిన తర్వాత 2005 లో సెంట్రల్ కమిటీ సభ్యుడు శాఖమూరి అప్పారావు ఆలియాస్ రవి రెండవ వివాహం చేసుకుంది.అతను 2010 లో నల్లమల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. మావోయిస్టు ఉద్యమంలో 35 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసిన రేణుక తాజా ఎన్ కౌంటర్ లో మృతిచెందడం మావోయిస్టు పార్టీకి తీరనిలోటనే చెప్పాలి. సోదరుడు జివికే ప్రసాద్ ఆలియాస్ సుఖదేవ్ ( గుడ్సా ఉసెండి ) 2014 లొంగిపోయాడు. కడవెండి గ్రామం అంటేనే రజకార్లకు పెత్తందార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టేది.విప్లవాల ఖిల్లా గా ఉన్న గ్రామం రేణుక మృతితో విషాధ ఛాయలు అలుముకున్నాయి.రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాద్ లోని నాగారంలో ఉంటున్నట్లు తెలిసింది.కూతురు మరణవార్త విన్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని తీసుకువచ్చేం దుకు చత్తీస్‌గఢ్ బయలుదేరినట్లు తెలిసింది. మావోయిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రేణుక మృతిచెందటంతో ఉద్యమ ప్రస్థానానికి నేటితో తెరపడింది.

# పండుగపూట విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఊర చెరువుకు సమీపంలో పఠాన్ యూసుఫ్ ఖాన్(65) కుటుంబం నివసిస్తుంది. ఈయనకు ముగ్గురు కుమారులు కాగా ఇరువురు ఖమ్మంలో ఉంటుండగా రెండో కొడుకు కరీముల్లా ఖాన్(45) తండ్రితో కలిసి ఉంటున్నాడు. పండగ రోజు నమాజ్‌కు పోయి వచ్చిన తర్వాత సాయంత్రం నాలుగు గంటల సమయంలో తండ్రి యూసఫ్ ఖాన్ గేదెలను తోలుకొని చెరువు వద్దకు వెళ్లాడు. గేదేలు చెరువులో దిగిన క్రమంలో ఇతను కాలుజారి గుంతలో పడి పోయాడు. దీనిని గమనించిన కొడుకు కరీముల్లా తండ్రిని కాపాడే ప్రయత్నంలో ఇతను కూడా చెరువులో గుంతలో పడి ఊపిరాడక మృత్యు వాత పడ్డాడు. కరీముల్లా నీటిలో మునిగిపోతున్న దృశ్యాన్ని ఓ మహిళ చూసి కేకలు వేయడంతో గ్రామానికి చెందిన యువకులు చెరువులోకి దిగి ఇరువురిని బయటకు లాక్కొని వచ్చారు. కాగా తండ్రీకొడుకులు అప్పటికే మృతి చెందారు. పవిత్ర రంజాన్ రోజు ముస్లిం కుటుంబంలో





ఇరువురు మృత్యువాత పడడంతో ఆ కుటుంబం తో పాటు గ్రామంలో విషాదం అలుముకుంది. కాగా గ్రామంలో ఉన్న ఊర చెరువు లో గత ఏడాది అక్రమంగా వందలాదిగా ట్రాక్టర్లు లారీలతో మట్టిని ఇష్టారీతిన తవ్వకాలు చేయడంతో ఏర్పడిన గుంతలలో నీరు ఉండి ఎక్కడ లోతు ఉన్నదో తెలియని పరిస్థితి తో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ చెరువులో పడి ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందినట్లు గ్రామస్తులు వెల్లడించడం గమనార్హం. ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకున్న బోనకల్ ఎస్సై మధుబాబు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల స్ఫూర్తిని నింపుకుందాం

## జాటోత్ ప్రేమ్ సింగ్ పిలుపు

**రఘునాథపాలెం మార్చి 31 ప్రభాతవార్త**

దేశం కోసం తమ నిండు ప్రాణాలని అర్పించినటువంటి షహీద్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 94వ వర్ధంతి నీ రాంక్యా తండ గ్రామంలో నిర్వహించడం జరిగింది సహిద్ భగత్ సింగ్ విగ్రహానికి ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ రఘునాథపాలెం ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మండల కార్యదర్శి ఇస్లావతూ రమేష్ లు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ...దేశం కోసం 23 సంవత్సరాలకే తమ నిండు ప్రాణాల్ని ఆర్పించినటువంటి చరిత్ర భగత్ సింగ్ రాజు గురు. సుఖ దేవ్ . దేశంలో రాష్ట్రంలో యువత మత్తు పానీయాలకు లకు అలవాటై చెడు దారి పడతావున్నారు అన్నారు.వాటి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తిని తీసుకొని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల్ని తెలుసుకొని యువకుల్ని చైతన్య పరుస్తా ఉంది భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల త్యాగం మరవరానిది వాళ్ల చరిత్ర మరవలేనిది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రఘునాథపాలెం మండల కార్యదర్శి ఇస్లావత రమేష్ పార్టీ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ పార్టీ డివిజన్ నాయకులు కెలో తూ.పాపారావు ధరావతూ లక్ష్మణ్ గ్రామ కమిటీ కార్యదర్శి ధరావత్ శివలాల్ జాటోతు బావ సింగ్ గూగులోతు. శ్రీను ఇస్లావత్ శ్రీను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి భూక్య రవి పి వై ఎల్ డివిజన్ నాయకులు ధరావత రవి. బాబు సోమ్లా వస్త్రం పోట్లా అజ్మీర శంకర్ కే లోత రమేష్ డిజె,/పిడిఎస్యు డివిజన్ నాయకులు. కెలోత్ బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో నూరు శాతం బొగ్గు ఉత్పత్తి..

(మొదటి పేజీ తరువాయి..)




పాయింట్ నుండి ప్రాజెక్ట్ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143 లక్షల టన్నులు (వీకేఓసి కు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసి) గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5!! తో సాధించడం జరిగింది అన్నారు. ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నేటి వరకు రక్షణతో సాధించి సింగరేణి సంస్థ కు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని సిఎండి బలరాం అన్నారు. అలాగే అధిక ఉత్పత్తి సాధించుటలో భాగస్వాములైనటువంటి సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి మరియు కిష్టారం ఓసి ఉద్యోగులను, అధికారులను అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేసిన జెవిఆర్ సిహెచ్ పి వారిని మరియు యూనియన్ ప్రతినిధులను అభినందించుటకు ప్రత్యేకంగా వెసులుబాటు చేసుకుని మరి ఇక్కడకు వచ్చానని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు.సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వలన సంస్థకు అలాగే వారి కుటుంబాలకు కూడా నష్టం జరుగుతుందని బలరాం తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షా లేం రాజు , ఎస్ ఓ టు జి ఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డి జి ఎం (పర్సనల్) బి శివకేశవరావుప్రాజెక్ట్ ఆఫీసర్ జే.వి.ఆర్ ఓసి2 ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్, కిష్టారం ఓసి ఎం.వి.నరసింహారావు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధి సముద్రాల సుధాకర్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి సి ఎన్. రామారావు తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి వేదిక కొత్తగూడెం నియోజకవర్గం





- బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం
- రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు
- మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం
- రంజాన్ ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, మార్చి 31 – ప్రభాతవార్త:**

అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, నేరెళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాకు తరలిరావాలి

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 31 – ప్రభాతవార్త:**



సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ రిలే నిరాహార దీక్ష చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ ఏప్రిల్ 3వ తేదీన ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అధిక సంఖ్యలో లంబాడి బంజారా సంఘ నాయకులు, లంబాడి రాజకీయ గిరిజన నాయకులు, గిరిజన లంబాడి కార్యకర్తలు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. లంబాడ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అగ్రకులాల అధిపత్యంలో ఇంకా నలిగిపోతున్న లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో లక్షల సంఖ్యలో లంబాడ ఓట్లు కలిగి ఉన్నాము గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన సత్త కలిగిన లంబాడాలకు రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కల్పించాలి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న లంబాడీలకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్కు ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో రావడానికి భాగస్వామ్యం అయ్యారు లంబాడాలను విస్మరించకండి మంత్రివర్గంలో స్థానం కల్పించండి లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించుకుంటే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మా తడాఖా ఏంటో చూపిస్తాం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శీను నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ హరీష్ నాయక్, కుమార్ నాయక్ కార్యదర్శిలు బోడ మంగ్య నాయక్, ధరావత్ నాగరాజు నాయక్ పాల్వంచ మండల అధ్యక్షుడు అశోక్ నాయక్, బోడ గణేష్ నాయక్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ నాయక్, బోడ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి తుమ్మల పర్యటన

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 31 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నాడు భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారని, ఉదయం 10:30 కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా శాఖల అధికారులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, సంబంధిత అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలతో ఈ సమావేశమునకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## పట్టణంలో రంజాన్ వేడుకలు

**కొత్తగూడెం టౌన్, మార్చి 31 – ప్రభాతవార్త:**



జిల్లాకేంద్రమైన కొత్తగూడెం పట్టణంతో పాటు సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముస్లీంలు ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్లు ఆచరించారు. వివిధ పార్టీల నాయకులు కులమతాలకు అతీతంగా వేడుకల్లో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు సైతం తమ తోటి వారిని ఆలింగనం చేసుకొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

**దమ్మపేట,ఏజెన్సీ మార్చి 31 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వెంకటాద్రి గూడెం వద్ద మూడు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి చందగ ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వరావు అనే వ్యక్తి మల్కారం గ్రామంలో కూలి పనికి వెళ్లి తిరిగి న ్ వ ( గా వ ం వె ై న కొమ్ముగూడెంకు వస్తున్న సమయంలో వెంకటాద్రి గూడెం వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సోమ సుశీలమ్మ మృతి

- నివాళులర్పించిన గింజల నర్సింహారెడ్డి, రెడబోతు గోపిరెడ్డి

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో సీనియర్ కాంగ్రెస్ నాయకురా లు సోమ సుశీలమ్మ ( 80) గుండెపోటుతో మృతి చెంద డంతో ఆమె పార్థివ దేహాన్ని మండల కాంగ్రెస్ కమిటీ సోమవారం సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించా రు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి,మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నాయకులు వట్టి శ్రీనివాస రెడ్డి, రెడబోతు సత్తిరెడ్డి, నల బోలు వెంకటరెడ్డి, నలబోలు సంగారెడ్డి, బజ్జూరు శ్రీనివాస రెడ్డి,గ్రామ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



# జవ్వాది కుటుంబంసేవలు అభినందనీయం

చర్ల, ప్రభాతవార్త :
చర్లకు చెందిన జవ్వాది కుటుంబం సేవా కార్యక్రమాలలో ముందుంటూ పేదలకు సహకారమందించడం అభినందనీయమని విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని జవ్వాది కుటుంబ సభ్యుడు, హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా పనిచేస్తున్న జవ్వాది ప్రశాంత్ అతని స్నేహితులు కదిరి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొద్దువర్ల శ్రీనివాస కార్తీక్, వల్లోజు బాగ్యయ్య, సూరి ఆదిత్య కుమార్‌ల సహకారంతో వనవాసీ విద్యార్థులకు 30 ట్రంకు పెట్టెలను వితరణగా అందచేసారు. ఈ సందర్బంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ మాట్లాడారు. వనవాసీ కళ్యాణ పరిషత్ అనుసరిస్తున్న ధర్మం, సేవాకార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేక వితరణలను అందచేస్తూ సంస్థలో కీలక భూమిక పోషించడం గర్వకారణమని అన్నారు. గిరిజన పేద విద్యార్థులపై అభిమానంతో ఆ కుటుంబం ఇప్పటికే రూ.30 లక్షల భూమిని వితరణగా అందించడంతో పాటు బియ్యం, వరుపులు, పాదరక్షలు, భోజన ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తుచేసారు. ఆదివాసీ మహిళలపై ప్రేమాభిమానాలతో చర్లలో ఎవరూ చేయనివిధంగా 35 మంది గర్భిణి మహిళలకు



సీమంతం చేసి వారిని గౌరవించుకున్న తీరు అందించినదనీయని అన్నారు. గోదావరి వరదల సమయంలోనూ వరద బాదిత కుటుంబాలకు రూ.80 వేల విలువచేసే వంట పాత్రలను అందచేసారన్నారు. అనేక మంది పేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించిన వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఇటువంటి అనేక మంది దాతల సహకారంతో తెలంగాణా రాష్ట్రంలోని అన్ని వనవాసీ విద్యార్థి నిలయాల కంటే చర్లలోని వనవాసీ విద్యార్థి నిలయం స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. కమిటి సభ్యులు శక్తి సామర్థ్యాల కారణంగానే ఈ ఘణత దక్కించుకుందని ప్రశంసించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, జవ్వాది కుటుంబ సభ్యుడు నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యపై తమకు గల మక్కువతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చదువుకొని అభివృద్ధిలోకి వస్తే మీకుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీలు, విద్యార్థులపై జవ్వాది కుటుంబంకు గల ప్రేమాభిమానాలకు కొదవలేదని అన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా వీరు ఆదివాసీ విద్యార్థులకు సహకారమందించడం హర్షనీయమన్నారు. వనవాసీ సంస్థకు ప్రభుత్వం నుండి కాని కార్పోరేట్ శక్తుల నుండి కాని నిదులు రావని స్పష్టం చేసారు. సంస్థ దాతల సహకారంతో స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. పేద విద్యార్థుల ఉన్నతికి మరింత మంది దాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. వనవాసీ చర్ల మండల కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దాతలు అందచేసిన వితరణలను సద్వినియోగ పరుచుకొని ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. అప్పుడే దాతల వితరణకు సార్థకత ఉంటుందన్నారు. విద్యార్థులు ధర్మానుగుణంగా మంచి నడవడికతో ఉంటు ఇటువంటి ఇటువంటి దాతలు సహకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివాసరావు, పామర్తి కౌషిక్, నిలయ కమిటీ సభ్యులు గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి, శివరాజుల కిషోర్, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.




## గురుకులంలో మొదటి సీటును సంపాదించిన ఏజెన్సీ విద్యార్థి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీకు చెందిన విద్యార్థి గురుకులంలో మొదటి సీటును సంపాదించి పలువురిని ఔరా అనిపించాడు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామానికి చెందిన విద్యార్థి బొగ్గం చైతన్య మండలంలోని కిడ్స్ క్యాపివేషన్ స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి గురుకులంలో మొదటి స్థానం సంపాదించాడు. గురుకులం కోచింగ్‌నకు శిక్షణ ఇచ్చిన మజ్జి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు వేముల నాగాకవ్వను కిడ్స్ క్యాపివేషన్ యాజమాన్యం, కుటుంబసభ్యులు అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్‌ఉల్‌ఫితర్

బూర్గంపహాడ్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త:
నెలరోజులుగా కఠోర ఉపవాసాలు చేసి ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) నమాజ్ ను సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లిమ్ సోదరులు ఘనంగా పండగ జరుపుకున్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని అన్ని మసీదులలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రాచీన గొమ్మూరు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బోర్డు కు తగిన ఏర్పాట్లను జామ మస్జీద్ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈద్గా ప్రార్థనకు హాజరైన బట్టా విజయ్ గాంధీభిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపకంగా "హదీస్"కనుగుణంగా నడుచుకోవడమే అల్లాహ్ మార్గం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ అన్నారు .రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం జింకలగూడెం గ్రామంనందు మైనారిటీ సోదరులు ఏర్పాటుచేసుకున్న ఈద్గా ప్రార్థనకు ఆయన హాజరయ్యారు . అల్లా ఆశీర్వాదం తీసుకున్నారుఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మతపెద్దలు,మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద మసీద్‌లో రంజాన్ వేడుకలు

**-వక్ఫ్ బిల్‌పై నిరసనలు**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్**

సారపాక ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సోమవారం సారపాక పెద్ద మస్జిద్ ఎ దావత్ ఈద్గా తాళ్లగుమ్మూరు లో సోమవారం ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ ను ముస్లిం మత పెద్దలతో, ముస్లిం సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ నమాజును పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినం అందరిలోను



సోదర భావాన్ని పెంపొందించి. కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. అనంతరం సుమారు 700 మంది ఈద్గాలో ప్రశాంతమైన వాతావరణంలో నమాజును పాటించి ఒకరిని ఒకరు కలింగం చేసుకొని ఈద్‌ఉల్‌ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్ 2024 సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల రిబ్బన్లను ధరించి నిరసనను వ్యక్తం చేస్తూ వక్ఫ్ ఆస్తులు అంటే వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజంలోని ధార్మిక, సాంస్కృతిక, సామాజిక అవసరాలను తీర్చడానికి వ్యక్తులు లేదా సంస్థలు దానం చేసిన ఆస్తులు. ఇవి మసీదులు, మదర్సాలు, సమాధులు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి సంస్థల నిర్వహణకు ఉపయోగపడతాయని ఈ ఆస్తులను నిర్వహించడం కోసం వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి అన్న విషయం బిజెపి కేంద్ర ప్రభుత్వం నాయకులు తెలుసుకోవాలని అన్నారు.

## ఆదివాసి హక్కులను కాలరాస్తున్న పాలక ప్రభుత్వాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలో రేగుబల్లి గ్రామంలో బిఎస్పి దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం దుమ్ముగూడెం మండల పార్టీ ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ... భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న భద్రాచలం దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం,వాజేడు మండలాలలో ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పాలిస్తున్నటువంటి పాలక ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ తద్వారా చేయబడిన 1/70 ఎల్ టి ఆర్, పిసా, చట్టాలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యక్తులకు భూములు దారా దత్తం చేస్తూ ఆధిపత్య వర్గాల వ్యాపారస్తులకు అవకాశాలు కల్పిస్తూ అనుకూలంగా ఉంటూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదవ షెడ్యూల్‌ను పూర్తిస్థాయిలో అమలుపరిచి సంపదపై భూములపై పరిశ్రమలపై ఉద్యోగాలపై పూర్తిస్థాయిలో జనాభా ప్రాతిపదికన ఆదివాసులకు అవకాశం కల్పించి వారిని స్వయంపాలన దిశగా బిఎస్పి నడిపిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ చరణ్ పార్టీ భద్రచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రామ్, భద్రాచల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు తుర్రం రాజు, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు జక్క వెంకట్, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, దుమ్ముగూడెం మండలం కోశాధికారి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం పనులు ఆకట్టుకునేలా ఉండాలి

**-భద్రాచలం ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లను ప్రముఖులు సందర్శించే అవకాశం ఉన్నందున తప్పకుండా గిరిజన మ్యూజియాన్ని తిలకించడానికి వచ్చే సూచనలు ఉన్నందున ట్రైబల్ మ్యూజియము ప్రముఖులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. మ్యూజియంలో సందర్శకుల కొరకు ఏర్పాట్లు చేసిన వివిధ కళాఖండాలను, పెయింటింగ్ చిత్రాలను మరియు చివరి దశలో జరుగుతున్న



పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు గిరిజన వంటకాల కోసం నిర్మాణం చేపడుతున్న స్టాల్స్ ఈరోజు సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో నిర్మాణం కంప్లీట్ అయిపోయి విద్యుత్ కనెక్షన్ కూడా పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో సందర్శకులు కూర్చోవడానికి అనుకూలంగా టేబుల్స్, కుర్చీలు ఏర్పాట్లు చేయాలని, గిరిజన తెగలకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులు అందుబాటులో ఉంచాలని, మ్యూజియం లోపలికి ప్రవేశించగానే పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆర్‌ఓ ప్లాంట్ మరియు రిసెప్షన్ కౌంటర్ ఏర్పాట్లు చేయాలని, క్రీడల కోసం ఏర్పాటు చేస్తున్న బీచ్ వాలీబాల్ మరియు మ్యూజియం చుట్టూ పూర్తి స్థాయిలో భూమిని రేపు సాయంత్రం వరకు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, టీఏ శ్రీనివాస్, ఏ ఈ రవి, జిపిఈఓ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని పిరాయిగూడెం గ్రామంలో పాండు రాజు,నాగేశ్వరావు,వెంకట్, లక్ష్మయ్య చెందిన 4 పూరి గుడిసెలు అగ్నిప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధం అవ్వడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం ఆ కుటుంబాలను పరామర్శించారు. చారిటబుల్ ట్రస్ట్ (విజయవాడ )వారిచే ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు , కలిపోయిన భూమి పట్టా బుక్ లు, సర్టిఫికెట్ లు తిరిగి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తెల్ల హరికృష్ణ, మండల జనరల్ సెక్రెటరి వెంకటేశ్వర్లు, దారపు నేనీరాంబాబు,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సిద్ది ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ గంట్ల ప్రశాంతి, వైస్ ప్రెసిడెంట్ కారం నవీన్, డింగి సందీప్ రెడ్డి, గద్దం శ్రీకాంత్, మరియు గ్రామ వాసులు పాల్గొన్నారు.

# విశ్వామిత్రను ఆదర్శంగా తీసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## - ఎస్పీతో కలిసి మొక్కలు నాటిన చిన్నారి విశ్వామిత్ర చౌహాన్

**కొత్తగూడెం టౌన్, మార్చి 31 – ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణే తన లక్ష్యం అని తన వంతు బాధ్యతగా కృషి చేయడానికి వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్ కు శ్రీకారం చుట్టి తనకు మూడు సంవత్సరాల వయసు ఉన్నప్పటి నుండి ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నేటికి 1031వ రోజుకు చేరుకుంది. రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారితో కలిసి మొక్కలు నాటి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి చిన్న వయసులో మొక్కలు నాటుతు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ప్రపంచ స్థాయి రికార్డులలో పేరు నమోదు చేసుకోవడం నిజంగా జిల్లాకు గర్వకారణం అని అన్నారు చౌహాన్ మొక్కలు నాటుతూ అందరూ మొక్కలు నాటాలని ప్రచారం నిర్వహిస్తూ ఉండడం గొప్ప కార్యక్రమం అన్నారు భూమి మీద జీవకోటికి ప్రాణదారం ప్రకృతి అని ఏ చెట్టు తన కోసం పూలు పూయదు తనకోసం ఫలాలు కాయదు అని ప్రాణకోటి కోసం తనువు అణువణువును అర్పించే తరువులను కాపాడాలన్న గొప్ప సందేశాన్ని ఇస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలని అన్నారు మొక్కలు నాటిన వారిలో డిఎస్పి, సీఐలు ఎస్సైలు ఉన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి.?

## - నీళ్ళ కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

**కొత్తగూడెం టౌన్, మార్చి 31 – ప్రభాతవార్త:**




జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని, ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఏప్రిల్ 12 న కొత్తగూడెం లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు, ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

## - పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 31 – ప్రభాతవార్త:**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు గారిని ఎస్పీ గారు ఘనంగా సత్కరించడం జరిగింది. పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ గారిని మరియు అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వజ్జ రామయ్య గారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ గారికి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

## - రైల్వే స్టేషన్ వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం ఏర్పాటు

**కొత్తగూడెం టౌన్, మార్చి 31 – ప్రభాతవార్త:**




ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జడ్పి ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాల్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కోనేరు పూర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కేకే శ్రీను, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, సుందర్ రాజ్, మసూద్, తలుగు అనిల్, పల్లపు వెంకటేశ్వర్లు, బాల పాసి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులపై పార్లమెంట్ లో ప్రత్యేకంగా తీసుకురాబోతున్న బిల్లుకు నిరసనగా ముస్లింలు పవిత్ర పండగ రోజు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఈద్గాకు వచ్చి ప్రత్యేక నమాజులు ఆచరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ బిల్లును రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. అన్నదమ్ముల ఉన్న ఈ దేశంలో ఇలాంటి బిల్లులు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# రాజీవ్ యువ వికాస పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

కొత్తగూడెం, మార్చి 31 – ప్రభాతవార్త:





రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, తమరి సూచనలు ప్రకారము హెల్ప్ డేస్ కార్యాలయంలో ఫిజికల్గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్ - ఉల్ - ఫితర్ వేడుకలు

**- రంజాన్ సందర్భంగా ముస్లింలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు**

**- మరోసారి మత సామరస్యాన్ని చాటుకున్న ఈద్ - ఉల్ - ఫితర్ వేడుకలు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన రంజాన్ మాసం ఈ నెల మొదటి వారంలో ప్రారంభమై ఉపవాస దీక్షలు దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలు మహమ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల ప్రవచనాలతో నెల రోజులుగా సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం కనీసం ఉమ్మి కూడా మింగకుండ వయసుతో తారతమ్యం లేకుండా చిన్న పెద్ద ముసలి వారు సైతం భక్తిశ్రద్ధలతో కఠిన దీక్షను చేసిన ముస్లిం సోదరులకు ఆదివారం రాత్రి చంద్రవంక దర్శనంతో ఉపవాస దీక్ష ముగిసింది దీంతో సోమవారం ఈద్ఉల్ఫితర్ వేడుకలను మండలంలోని చంద్రుగొండ, తిప్పనపల్లి, మహ్మద్ నగర్ గ్రామాల్లో ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని చంద్రుగొండ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఇమామ్ రంజాన్ పర్వదినం సందర్భంగా పండుగ గొప్పతనం, సమాజంలో మనిషి జీవనవిధానం, ప్రార్థనల సారాంశం, ముస్లింలు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై ప్రార్థనల అనంతరం వివరించారు. ఈద్ఉల్ఫితర్



సందర్భంగా ముస్లిం సోదరులకు పలు రాజకీయ పార్టీల నాయకులు, ఇతర మత పెద్దలు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రుగొండ మండల ఊ పత్రిక రిపోర్టర్ ఎస్.కె జాఫర్ నివాసంలో జరిగిన ఈద్ఉల్ఫితర్ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేనేటి విందును సేవించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, చలపతిరావు, గోవింద్ రెడ్డి, కేశబోయిన నరసింహారావు, నరుకుల్ల వాసు, నున్నా వెంకటేశ్వరరావు, దారా వెంకటేశ్వరరావు, రామరాజు, అంజన్ రావు, పోశం హనుమంతరావు, చిన్నంశెట్టి మహేష్, సిహెచ్ రాములు, మెకానిక్ చారి, బి శంకర్, నాన్నకు సంపత్, బుంగ శ్రీను, వారాధి సత్యనారాయణ, కుక్కముడి లక్ష్మణ్, శ్రీరామ్ రమేష్, నల్లమోతు రఘుపతిరావు, భోగి కృష్ణ, రాంపండు, చీదెళ్ళ పవన్, సంకా శంకర్, కుదుమూరి సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, చందు (ప్రిన్స్), తేజ వత్తి వెంకటేష్, మండల పాస్టర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి ఎస్ లాజరస్, ట్రెజరర్ జడ్సన్, సిఎస్ఐ ఫాదర్ ఆద్రూస్, కే ఎలియా కుమార్, తదితరులు పాల్గొన్నారు.






# రెండవ రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు

పాల్వంచ రూరల్, మార్చి 31 – ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారి వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. ఉదయం నాదనీరాజనం, శ్రీచక్రార్చన, సూర్యనమస్కారాలు, శ్రీ సూక్త పారాయణ, చండీ సప్తసతి పారాయణం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన నిర్వహించారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, మధ్యాహ్నం అమ్మవారికి మమానివేదన, అనంతరం మల్లెపూలతో లక్షకుంకుమార్చన, శ్రీ లలితాసహస్ర నామార్చన నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్ర పండుగ రంజాన్

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ టౌన్, మార్చి 31 – ప్రభాతవార్త:

మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్థనలు జరిగాయి. అనంతరం ఈద్గా ఎదుట కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులమతలకతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్నీ పెంపోందిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, ఎస్కే చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్యా, షఫి, సందు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కరకగూడెం,ప్రభాతవార్త:





మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆహ్వానం మేరకు వారి స్వగ్రాహానికి వెళ్లి రంజాన్ పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి , మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య , మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు ,మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్ ,మండల నాయకులు భూక్య అర్జున , బరపటి వెంకన్న , దొంతు మల్లయ్య , వగలబోయిన శ్రీను , బుడుగుల మధు, కరకపల్లి నాగేష్ , గాంధర్ల రామనాథం, దుర్గం కన్నయ్య , జిమ్మిడి నవీన్ తదితరులు పాల్గొని వారి అతిథి మర్యాదలు స్వీకరించారు.

# ఖానాపురంలో ఘనంగా రంజాన్ వేడుకలు

వైరారూరల్, మార్చి31,ప్రభాతవార్త:



వైరా మండలం ఖానాపురం గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ముస్లీం సోదరులు జరుపుకున్నారు. ఖానాపురంలో రైతువేదిక సమీపంలో ఈద్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఉపవాసాలు చెల్లించుకున్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రంజాన్

వైరా, మార్చి31,ప్రభాతవార్త:



వైరాలో స్థానిక రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈద్గా వద్ద రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ ప్రార్ధనలు ప్రశాంతంగా జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాలా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త:




రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణంలో గల ముస్లిం సోదరులకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు సోమవారం వారి గృహాలకు వెళ్లి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కల్లూరు మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ అబ్బాస్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా మాజీ ఆత్మ కమిటీ సభ్యులు షేక్ జానీ ఇంటికి, అదే విధంగా జాన్ పాషా, మండల ముస్లిం మైనార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ అబ్దుల్ మునాఫ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జానీ తదితరుల గృహాలకు వారి ఆహ్వానం మేరకు వెళ్లి పండగ శుభాకాంక్షలు తెలిపి, వారి ఇచ్చిన ఆతిథ్యంను స్వీకరించారు. సండ్ర వెంకట వీరయ్య తరపున వారికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెద కంటి రామకృష్ణ, మేకల కృష్ణ, సిహెచ్ కిరణ్ కుమార్, ఉబ్బన వెంకటరత్నం, కొరకొప్పు ప్రసాద్, పిచ్చిరెడ్డి, అజ్మీర జమలయ్య, దార్ల నరసింహారావు, ఖమ్మం పాటి రమేష్, నేపాల్ కృష్ణ, లక్ష్మణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మట్టా

కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త:

కల్లూరు మేజర్ గ్రామంలోని మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె బాజీ నివాసం, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ఉస్మాన్ నివాసం, మాజీ వార్డు సభ్యులు, ఎస్.కె మైబు, నివాసం, మసీద్ సదర్ సైదులు నివాసం, కల్లూరు ముస్లిం సంఘం మండలం అధ్యక్షులు షేక్ అలీ నివాసం, యూసుఫ్ నివాసం, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు తురాబ్ అలీ నివాసం నందు రంజాన్ సందర్భంగా వారి, కుటుంబ సభ్యులకు సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రంజాన్ పవిత్రమైన నెలగా, త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువల ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమాజంలో శాంతి, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రంజాన్ పండుగను ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేటీఆర్, నోటి కృష్ణారెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాసరావు, యాస శ్రీకాంత్, పాప బత్తిని నగేష్, తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాసరావు, కిష్టం శెట్టి కొండలు,భూక్యా శివకుమార్ నాయక్, గూగులోతు ప్రసాద్ నాయక్, బానోతు చందు నాయక్, పొన్నూరి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.








# బాణాపురంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త :



మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా గ్రామస్తులందరూ ఒకచోట చేరి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ముస్లిం సోదరులు వారందరికీ కీర్ ఇచ్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకతీతంగా శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఖమ్మంపాడులో ఈద్గాకు స్థలం దానం

మధిర మార్చి 31 ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో ముస్లింల పవిత్ర ప్రార్థన స్థలం ఈద్గా కోసం స్వర్గీయ మువ్వా పున్నయ్య జ్ఞాపకార్థం కుమారులు స్వర్గీయ మువ్వా జానకిరామయ్య, మువ్వా రమణయ్య, మువ్వా శేషగిరి రావు వారసులు 10 సెంట్లు స్థలాన్ని ముస్లింలకు దానంగా ఇచ్చారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఈ స్థలాన్ని వారికి అప్పగించగా ముస్లింలు పవిత్ర నమాజ్ నిర్వహించారు. ముస్లింల స్మశాన వాటిక దారి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో పై దాతలు పది అడుగుల దారి కోసం స్థలం కేటాయించారు. ఖమ్మంపాడు ముస్లింలు వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిమూలం కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం

మధిర మార్చి 31 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీను కుటుంబాన్ని సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. పట్టణంలోని సిద్ధారెడ్డి బజార్ లోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లిన భట్టి విక్రమార్క శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# రూ.3.46 కోట్ల వ్యయంతో నూతన నర్సింగ్ కాలేజీ నిర్మాణం

**- వైద్య రంగంలో నర్సుల పాత్ర చాలా గొప్పది**

**- నూతన బిల్డింగ్‌ను ప్రారంభించిన సింగరేణి సీఎండీ బలరాం**

కొత్తగూడెం, మార్చి 31 – ప్రభాతవార్త:

సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని సోమవారం సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యధునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు. వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి అలాంటి కోర్సు ను సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరము నుండి నిర్వహింకూకుంటున్నామని మన నర్సింగ్ కళాశాల లో విద్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాలలో,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సీ నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే మన లక్ష్యం అని తెలిపారు. సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని, అదే విధముగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలె సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు మరియు ఉద్యోగులు మరింత ప్రదునిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభించుకోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి సింగరేణి సంస్థ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ఈ ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్(పి పి) పా కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి, సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవిత నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఆక్రమిత స్మశాన దొంక స్థలాల్ని స్వాధీనం

**-అధికారుల ప్రాథమిక నివేదిక పై డిప్యూటీ సీఎం ఆదేశాలు**

**-హైడ్రా తరహా నిర్ణయాలకు శ్రీకారం..?**

**-వార్త కథనంపై తుది కదలిక**

(మధిర ప్రభాతవార్త):

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆక్రమిత స్థలాలు, చెరువులు నాళాలు స్వాధీనంపై హైడ్రా పేరుతో సారించిన దృష్టి మధిర మున్సిపాలిటీ పరిధిలో కూడా శ్రీకారం చుట్టనుందని తెలుస్తోంది. మధిర పట్టణంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయానికి సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక పరిధిలో ఉన్న 10.2 ఎకరాల స్థలం, దానికి ఆనుకొని ఉన్న దొంక స్థలం ఆక్రమణ లపై ఎట్టకేలకు స్వాధీనం చేసుకునేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. సర్వే నెంబర్ 424 స్మశాన వాటిక స్థలం, దానికి అనుబంధంగా ఉన్న దొంక పై ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ ఏడాది జనవరి 17న జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఆదేశాలతో హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు సమీపంలో ఉన్న దొంక దారి స్థలంపై జిల్లా సర్వే అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ల సంయుక్త పర్యవేక్షణలో సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. డిప్యూటీ సీఎం ఆదేశాలతో పూర్తిస్థాయి నివేదికలను ఆక్రమణదారుల వివరాలను ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను తయారుచేసిన అధికారులు నివేదికను కలెక్టర్కు అందజేశారు. ఆయన సూచనల మేరకు ఫిబ్రవరి 7న ఆక్రమణదారులుగా గుర్తించిన 32 మంది కి నోటీసులను పంపిణీ చేసే ప్రక్రియను రెవిన్యూ మున్సిపల్ యంత్రాంగం సంయుక్తంగా చేశారు. అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత 15 రోజుల కాల పరిమితితో వివరణ ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించారు. కాగా అధికారులు గుర్తించిన నాలుగు ఎకరాల స్థలంలో కొంత ప్రాంతం పేద వర్గాలకు చెందిన కుటుంబాలు నివసిస్తుండటం, వీరు సమీపంలో ఉన్న మరో సర్వే నెంబర్ కు చెందిన యజమాని నుండి భూమిని కొనుగోలు చేసినట్లు డాక్యుమెంట్స్ అధికారులకు చూపడం జరిగింది. అలాగే ఖాళీ ప్రదేశాలుగా ఉన్న మల్లెం లక్ష్మీబాయమ్మ



(బొట్టుమాంబ), స్థానికంగా ఉన్న ప్రముఖ వైద్యునికి సంబంధించి నివేశన స్థలంగానే ఉన్న భూమి ని స్వాధీనపరిచేందుకు వారు సమ్మతించడం జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ భవన నిర్మాణం, మిలీనియం స్కూల్ లో కొంత భాగం, ఇతర ప్రైవేటు వ్యక్తులు కూడా దొంకస్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు నివేదిక లో పొందుపరిచారు. ఈ నివేదికను డిప్యూటీ సీఎం దృష్టికి జిల్లా కలెక్టర్కు తాసిల్దార్ సమర్పించడం జరిగింది. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో తుది నిర్ణయం ఆలస్యమైనట్లు సమాచారం. ఉగాది పర్వదినం నాడు మధురకు వచ్చిన డిప్యూటీ సీఎం దృష్టికి రెవిన్యూ మున్సిపల్ అధికారులు ఆక్రమణ స్థలాల అంశం విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో మరో మారు పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన ఈ స్థలాలను స్వాధీనం చేసుకునే దిశగా తక్షణం చర్యలు చేపట్టాలని మౌఖికమైన ఆదేశాలు ఇచ్చినట్లు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. దీనిపై కలెక్టర్ నుండి నిబంధనల కు అనుగుణంగా ఆదేశాలు తీసుకుని త్వరలోనే హిందూ స్మశాన వాటిక, ప్రభుత్వ దొంకస్థలం ను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. దొంకస్థలంగా గుర్తించిన భూమిలో ఆక్రమణ/అనుభవంలో ఉన్నవారు 6881 స్క్వే.యార్డ్ ల భూమిలో ఓపెన్ ప్లాట్లుగా 2120 స్క్వేర్ యార్డ్ భూమి ఉంది. మిగిలిన దానిలో నారాయణ స్కూల్ బోనగిరి వనజ 2040 వాసిరెడ్డి అమూల్య(మిలీనియం స్కూల్) 705,వాసిరెడ్డి సతీష్ 270,చప్పిడి నాగమణి 450, షేక్ జాన్ బి 147, దొంతబోయిన పద్మ 300, మడుపల్లి నాగరాజు 310, గద్దల కృష్ణ 220, మొగిలి అలివేలు 144 సూర్యదేవర జయలక్ష్మి 150 పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ 25 స్క్వేర్ యార్డుల భూమిని ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు.

**-స్మశాన వాటిక సంబంధించి 424 సర్వేలో..ఆక్రమణలు**

బోనగిరి వనజ(నారాయణ స్కూల్) 370, తుమ్మలపల్లి నాగేశ్వరరావు 300 అద్దంకి వీరయ్య 155, మల్లెల లక్ష్మి 150, తిరుపతి ధూర్జీ 52, పొన్నం దానియేలు (చర్చి) 45, కేశవపట్నం వెంకటేశ్వర్లు 150 తిరునగరి పద్మావతి 50 అద్దంకి గోపి 100 కొల్లా శీను 798 ముంగి ఎల్లయ్య 200 ముంగి శీను 200 అద్దంకి వెంకటేశ్వర్లు 150 ముంగి చిన్నయ్య 100 అద్దంకి వెంకట రాములు 250, ముంగి వెంకయ్య 131, ముంగి బంగారు 76, పొన్నం దానియేలు 38, గుర్తు తెలియని వ్యక్తి 400, మల్లెల లక్ష్మీబాయమ్మ(బొట్టు మాంబ) 560, మొత్తం4275 స్క్వేర్ యార్డ్ ల భూమి ని వారి ఆధీనంలో (ఆక్రమణ)లో ఉన్నట్లు అధికారులు తేల్చారు. కాగా, సుమారు 15 ఏళ్లుగా హిందూ స్మశాన వాటిక స్థలం ఆక్రమణ లపై నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునే దిశగా స్వయంగా డిప్యూటీ సీఎం ఆదేశాలు ఇవ్వడం తో అంతిమంగా ఈ ఆక్రమణలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారనే విషయానికి తుది రూపం ఇచ్చినట్లు అయింది. మధిర పట్టణంలో ప్రభుత్వ స్థలాలు దొంకలు విలువైన స్థలాలు రికార్డులను తారుమారు చేసి పట్టణంలోని బడాబాబులుగా చలామణి అవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ వెంచర్లను వేసి అమ్ముకున్నట్లు ఎన్నో ఏళ్లుగా ఫిర్యాదులు ఉన్నా అధికారులు స్పందించని పరిస్థితి. ప్రస్తుతం ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వయంగా డిప్యూటీ సీఎం స్మశాన వాటిక స్థలం, ప్రభుత్వ దొంకపై దృష్టి సారించడంతో పట్టణంలో అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ స్థలాలు దొంక స్థలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటారన్న విషయమై ప్రజల్లో చర్చ జరుగుతోంది. హైడ్రా తరహా నిర్ణయాలకు అధికారులు సిద్ధమవుతుండడంతో ఆక్రమణలు అన్యాక్రాంతాలతో సొమ్ము చేసుకున్న బడా బాబుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మధిర పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములు ఉండగా ఇవి రికార్డు పరంగా కనుమరుగు కావడం కోసమెరుపు.

# విద్యార్థులపై నిర్బంధ ఆంక్షలను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలి

**-విద్యార్థులంతా ఐకంగా పోరాడండి**

**-మావోయిస్టు రాష్ట్ర నేత జగన్**

భద్రాచలం, ప్రభాతవార్త :


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 13వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఉత్తర్వులు జారీ చేస్తూ, ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు ఇచ్చిందని ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర నేత జగన్ ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీలో అభ్యుదయ, విప్లవ చైతన్యం కలిగి ఉన్న విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి విద్యార్థుల ఆందోళనలను, ధర్నాలను నిషేధించిందని, ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ బహుషత్ ను నాశనం చేస్తాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం కేవలం కార్పొరేట్ల (దళారీ నిరంకుశ బూర్జువా వర్గం)కు విద్యను ప్రైవేటీపరం చేయడం, యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పచెప్పడానికి (అమ్మకానికి) పథకాన్ని రూపొందించారని, అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. 32వ రాజ్యాంగ చట్ట సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించిన సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములను రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించికోకుండా 400 ఎకరాలను అమ్మకానికి పెడుతున్నారని, ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని, నేటి పాలకుల విధానాలు వలన మనుసెన్నటి కంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థులు నిజాం ప్రభుత్వం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వరకు వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలంగాణ సామాజిక, రాజకీయ, ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారని, కేవలం విద్యార్థుల సమస్యలకే పరిమితం కాలేదని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేసారని, నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలితాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నాయని, అందులో భాగంగానే యూనవర్సిటీలో కొనసాగుతున్న ప్రజావోద్యమాలపై అణిచివేత ఆంక్షలను విధించాయని ఆరోపించారు.ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువా (కార్పొరేట్) అనుకూల నిషేధపు ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐకంగా ఉద్యమించాలంటూ పిలుపునిచ్చారు.

# శాస్త్రోక్తంగా అమ్మవారి పునః నూతన ధ్వజస్థంభ ప్రతిష్ఠ

**-తండోపతండాలుగా విచ్చేసిన సారపాక భక్తజనం**

**-ఆలయకమిటీ సభ్యులకు పలువురి ప్రశంస**

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద జరుగుతున్న పొంగళ్ళ జాతరమహోత్సవములు ముగించుకొని ఉగాది పర్వదిన హోమాలు,పూజా కార్యక్రమాలు ముగించుకొని సోమవారం అమ్మవారి పునః నూతనధ్వజస్థంభం ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ధ్వజస్థంభం ప్రతిష్ఠకు సారపాక వాసులు తండోపతండాలుగా వచ్చి శ్రీ కనకదుర్గమ్మ అమ్మ ఆలయ ప్రాంగణం అంతా జై దుర్గ జైజై దుర్గ, జై కాళి జైజై కాళి అని అమ్మవారి నామస్మరణ తో మారుమ్రోగింది. ధ్వజస్థంభం భారి క్రేన్ సహాయం తో ప్రతిష్ఠించే సమయంలో భక్తుల కోలాహలంతో నిండిపోయింది. బ్రహ్మ శ్రీ వెల్లి మోహన్ శర్మ పర్యవేక్షణలో హైదరాబాద్ వాస్తవ్యులు పిశుపాటి శివకుమార్ శర్మ, కొత్తగూడెం వాస్తవ్యులు కటకం హరి ప్రవీణ్ శర్మ ఈ శిష్య బృందం ఈ ఆలయ ప్రధాన అర్చకులు వెల్లి శివసాయి కుమార్ శర్మ ఈ ప్రతిష్ఠ మహోత్సవం కొనసాగింది. సారపాక భాస్కర్ నగర్ నివాసి భూక్య లక్ష్మణ్ నాయక్ శారద దంపతులచే ధ్వజస్థంభ వితరణ జరిగింది. ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ చేసిన ప్రత్యేక ఏర్పాట్లను పలువురు ప్రశంసించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు





## ప్రార్థనలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం కల్చరల్, మార్చి 31 ప్రభాతవార్త:** పరమ పవిత్రంగా భావించే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం షవ్వాల్ నెలవంక కనిపించడంతో ఈద్ ఉల్ ఫితర్ను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు సోమవారం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గత నెల రోజులుగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 30 రోజులపాటు ఆధ్యాత్మికంగా భక్తి శ్రద్దలతో దేవున్ని స్మరిస్తూ, కఠోరఉపవాస దీక్షలు పాటించారు. సోమవారం ఉదయం నగరంలోని గొల్లగూడెం , గాంధీచౌక్ ఈద్గా, మసీదులకు వెళ్ళి ప్రత్యేక నమాజులు ఆచరించారు. ఇందుకు ముస్లింలు కొత్త దుస్తువులు,కొత్త హంగులతో తెల్లని టోపిలు. అత్తరు పన్నీరు పరిమళాలు అద్దుకొని ఈద్గాలకు అందరూ కలిసి చేరుకున్నారు. నిర్ణీత సమయంలో చేసే ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో పాటు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ రంజాన్ పండుగ వెనుక గొప్ప సందేశం దాగి ఉందని అన్నారు. మానవాళి హితాన్ని ఆకాంక్షి ంచే సందర్భమే పండుగ అని క్రమశిక్షణ . దాతృత్వం. ధార్మి చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. దానిని ఎంతో పవిత్రంగా ఆచరించి రంజాన్ మాసం ముగించుకొని ఈద్ ఉల్ఫిత్ ను ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటారని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు పవిత్ర ఖురాన్ లోని ముఖ్య అంశాలను చదివి వినిపించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అస్సలాము అలైకుం అంటూ ఈద్ ముబారక్ లు చెప్పుకున్నారు. చిరునవ్వులతో అందరినీ దగ్గరికి తీసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నార ఆలింగనాలు, అలాయ్బలాయ్లతో హిందూ ముస్లింలు ఆనందోత్సహాలు పంచుకున్నారు. ఇంటికి వచ్చిన తరువాత రుచికరమైన షీర్ ఖుర్మాను ఆరాగించారు. స్నేహితులు, అతిథులను ఆహ్వానించి సేమియా పాయసం అందించారు. నగరంలోని ముస్లింలు అందుబాటులో ఉన్న ప్రత్యేక ఈద్గాలకు వెళ్ళి ప్రార్థనలు చేశారు. గొల్లగూడెం ఈద్గా వద్ద ప్రత్యేక షామియాను, టెంట్లు ఏర్పాటు చేశార మంచినీటి వసతి కల్పించారు. పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. రంజాన్ వేడుకను ఆనందమయంగా ముస్లిం సోదరులు జరుపుకున్నారు.

### రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రంజాన్ పండుగ సందర్భంగా గాంధీచౌక్ ఈద్గా నందు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసారు.అనంతరం కార్పొరేటర్ మక్బుల్,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్,జిల్లా మైనారిటీ



అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ కౌన్సిలర్ నజీముద్దీన్, టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్, ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు త్యోసిఫ్, ఖయ్యుమ్, మస్తాన్, మున్నా, అహ్మద్, ఆసిఫ్, షౌకత్, హకీమ్, ముజాహిద్, అబ్బాస్, అసద్, అఫ్జల్, వాహద్ తదితరుల ఇంటికి వెళ్ళి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,కార్పొరేటర్ కూరాకుల వలరాజు, మక్బుల్, నాగండ్ల కోటేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్, పల్లా రోజ్ లీనా, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లామైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,నాయకులు పాలడుగుపాపారావు, దనాలకొండయ్య,మాటేటి కిరణ్, దయాకర్, అశోక్, వీరేందర్, పిరోజ్, చోటు, సోహైల్, చంటి, ఇజారుద్దీన్, షారుఖ్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించండి

## యూనివర్సిటీ క్యాంపస్ భూములను పరిరక్షించండి
## పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 31, ప్రభాతవార్త**

ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుందని, ఇది ముమ్మాటికి



అప్రజాస్వామికమైన చర్య అని యూనివర్సిటీ విద్యార్థులపై ఇలాంటి చార్జి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుందని,దీన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ. తీవ్రంగా ఖండిస్తుందని , ప్రజాస్వామ్యకు వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

### జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ

### రైల్వే పాసులపై కేంద్రంతో సంప్రదింపులు కొనసాగించాలని కోరిన జిల్లా కమిటీ

**ఖమ్మం, మార్చి 31, ప్రభాతవార్త :**



గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50!! రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి ,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళా ప్రారంభం

**ఖమ్మం మార్చి31, ప్రభాతవార్త**



ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు. గత 13 సంవత్సరాల అనుభవంతో ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడిపండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందిస్తున్నారు. ఈ సీజన్ కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని, పంట సరిగా దిగుమతి రాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తున్నట్లు ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ హార్టికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

## - సమిష్టి కృషితోనే లక్ష్య సాధన

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31:**




మణుగూరు ఏరియాలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు, పక్కా ప్రణాళికతో సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పని చేశామని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాకు 2024-25 సంవత్సరానికి గాను సంస్థ నిర్దేశించిన 127.60లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 127,00లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, ఏరియాలో 100 శాతం ఉత్పత్తి నమోదైనట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా నుండి 120.78లక్షల టన్నుల బొగ్గు రవాణ చేసినట్లు, ఇందులో రైల్వే ద్వారా 71,98,956 టన్నులు, రోడ్డు ద్వారా 44,01,556టన్నులు, రోప్ వే ద్వారా 4,77,491 టన్నులు బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఓబీ 143.50లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. ఏరియాకు 2025-26సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన 114.90లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి పక్కా ప్రణాళికతో సాధిస్తామన్నారు. మణుగూరు ఏరియాను ట్రాన్స్‌పోర్టు, ప్రొడక్షన్‌లో అగ్రభాగాన నిలిపిన ఏరియా అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు యూనియన్ల ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ, మణుగూరు ఓసీ పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, ఏరియా ఇంజనీయర్ శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావ్, డీజీఏ(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో మేరీ కుమారి, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్ రాజ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.




# ఘనంగా రంజాన్ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 31:**



మండల కేంద్రంలోని మంచికంటినగర్ ఈద్గా నందు మండలంలోని ముస్లిం సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్‌ల్‌ఫితర్ నమాజును ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందని, ఈనెల 1000 నెలల్లో చేసుకున్న పుణ్యాలతో సమానమని, అతి పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ అత్యంత కఠోరమైన ఉపవాస దీక్ష చేసి తమ పాపాల నుండి విముక్తి కొరకు ఆ అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అందులో భాగంగా నమాజు, రోజా,ఫిత్రా, జకాత్, మరియు వీరి వీరి గా దానధర్మాలు చేయాలని,పరమత సహనాన్ని పెంపొందించాలని, ఎదుటివారితో సోదర భావంతో మెలగాలని,వారిపై జాలి,కరుణ,దయ, చూపించాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ కమిటీ సభ్యులు మత గురువు, మత పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరికి అల్లా దీవెనలు ఉండాలి

## -అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్

## -ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## -మణుగూరు రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 :**



మణుగూరు మండలంలో రంజాన్ పండుగను ముస్లీం సోదరులు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లీం సోదరులకు హిందు సోదరులు ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ముస్లీం సోదరులు మసీదులు, ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు(నమాజ్) నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరూ అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండల కేంద్రంలో ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరిని కలిసి అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికి అల్లా దీవెనలు ఉండాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని, ముస్లీం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని అన్నారు. రంజాన్ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలు జీవన శైలిని మార్చుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద మణుగూరు డీఎస్పీ వీ. రంద్రారెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమండలంలో జైబాపు, జైభీం, జైసంవిధాన్ నిర్వహించాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 :**

ప్రతి మండలంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ఒత్తిడిచేస్తూ కాంగ్రెస్‌పెద్దలు జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించినట్లు ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల అనుసారం అన్ని మండలాల్లో జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశాబ్ధాలుగా బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించి రాజ్యాంగాన్ని ఎలా కించపరుస్తూ వస్తుందో ప్రజలకు తెలిపేందుకు అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడేంఉకు ప్రతి గ్రామం, పట్టణంలో ఐక్యత, సమాజిక న్యాయం సందేశంతో పాదయాత్ర చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, నీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఖిల్

**పినపాక ప్రభాతవార్త మార్చి 31:**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మదాసు అఖిల్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న క్రమంలో అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్,గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారన్నారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారని,ఇది అత్యంత అవమానకరమైన ఘటన అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# ఐక్యత, సోదరభావానికి ప్రతీక రంజాన్

## - ఘనంగా రంజాన్ వేడుకలు

**కరకగూడెం,ప్రభాతవార్త:**



పరస్పర శాంతికి, సహనానికి, సుహృద్భావానికి ప్రతీకగా ముస్లిం ప్రజానీకం నిర్వహించుకునే రంజాన్ పండుగను సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కొత్త దుస్తులు ధరించి, స్థానిక మస్జీద్లలో ప్రత్యేక సాముహిక ప్రార్థనలు చేసారు. ఈ మేరకు కరకగూడెం జామ మస్జీద్ నందు మోలానా మొహమ్మద్ ఫిరోజ్ రంజాన్ గొప్పతనాన్ని వివరించి శాంతి సందేశాన్ని ఇచ్చారు. రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం స్నేహితులు, బంధువులను కలుసుకుని ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా రంజాన్ నెలవంక ఆదివారం కన్పించడంతో గత 29రోజుల కఠినమైన ఉపవాసలతో, నిరంతరం దైవ చింతనలో గడిపిన ముస్లింలు ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) పండుగను వైభవంగా జరుపుకొనున్నారు.





# ఆపరేషన్ కగార్ని వెంటనే నిలుపుదల చేయాలి

## - సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

**గుండాల, మార్చి 31 ప్రభాతవార్త :**

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరుతూ గుండాల మండల కేంద్రంలో గోడ పత్రికలు సోమవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు మండల కార్యదర్శి అరెం నరేష్ మాట్లాడుతూ... చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఆదివాసులు పై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను విస్తాపన గురిచేసి అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుంది బిజెపి పాలనలో మనుషులను చంపి సంబరాలు చేస్తూ డీజేతోడాన్సులు స్వీట్లు పంచుకొని తినటం క్రూరత్వానికి పరాకాష్ట అన్నారు.



గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయి. ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైల్లో పెడుతున్న పరిస్థితి నేడు ఉంది. మధ్య భారత దేశంలో ఆదివాసి ప్రాంతాలను సైనికీకరణ చేస్తూ పెద్ద ఎత్తున మిలిటరీ క్యాంపులు నిర్వహిస్తూ హింసను సృష్టిస్తుంది ఏడుగురికి ఒక సైనికుడు చొప్పున ఈరోజు ఉన్నారు. నాగాలాండ్, మణిపూర్, కాశ్మీర్ లాగా సైనిక నియంత్రణలోకి ఈ ప్రాంతాన్ని తీసుకుంటున్నారు. భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చినటువంటి స్వేచ్ఛ స్వతంత్రాలను హరించే విధంగా ముఖ్యంగా ఆదివాసుల జీవించే హక్కుని నిరాకరిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చినటువంటి హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆపరేషన్ కగారిని నిలుపుదల చేయాలని అడవి ప్రాంతాల నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని ఆదివాసీల హత్యలను ఆపాలని ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ కాండను మానుకోవాలని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి అన్నారు. బహిరంగ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు మావోయిస్టులు నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాల్సిన అవసరం ఉంది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్టు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే మహాధర్న కార్యక్రమానికి జర్నలిస్టులు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనకు ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శక రవి, యాసారపు వెంకన్న, మానాల ఉపేందర్, మాదాల అశోక్, కల్తి ప్రమోద్, అరెం రామారావు, తాటి కృష్ణ, కోరం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు

**గుండాల, మార్చి 31 ప్రభాతవార్త:**



నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు మండల కేంద్రంతో పాటు కాచనపల్లి లో సోమవారం ఘనంగా ఈద్ఉల్ఫితర్ (రంజాన్) వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద, కాచనపల్లిలో మసీదు వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు దివ్య ఖురాన్ లోని సూక్తులను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

చత్తీస్గడ్ లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని ఎన్డీ పోస్టర్లను సోమవారం ఇల్లెందు మండల పాత రొంపేడులో ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. ఏప్రిల్ 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు ఎండి. రాసుద్దీన్, డి. ప్రసాద్, తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న, రావూరి ఉపేందర్ రావు, ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్లు అజ్మీర శంకర్, వి. సరోజన, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య హర్ష, కోరం సీతారాములు, నరేష్, బత్తిని సత్యం, ఈసం కృష్ణ, చింత ఉదయ్, పూనెం రంగన్న, కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిమ్‌లకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే

**ఇల్లందు టౌన్, మార్చి 31, ప్రభాతవార్త:**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఈద్గా వద్ద నమాజ్ చేసిన ముస్లిమ్ సోదరులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిమ్ సోదరి, సోదరీమణులు రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

# రంజాన్ సందర్భంగా పాత పాల్వంచలో ముస్లింలకు శుభాకాంక్షలు

**పాల్వంచ టౌన్, మార్చి 31 - ప్రభాతవార్త:**



రంజాన్ పర్వదినం సందర్భంగా పాత పాల్వంచలోని ఈద్గా వద్ద, మజీద్ లలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. ముస్లింల ఇంటికివెళ్ళి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ముస్లింలు ఒక నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షలు ఎంతో నిష్ఠతో చేస్తారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం అందరిలో సోదరభావం పెంపొందించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, ఎస్వీఆర్కే ఆచార్యులు, పైడిపల్లి మహేష్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, బొశెట్టి సాంబయ్య, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వనమా

**పాల్వంచ టౌన్, మార్చి 31 - ప్రభాతవార్త:**



పాల్వంచ ఇందిరా కాలనీ ఈద్గా వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి సేమియా పంపిణీ చేశారు. మాజీ మంత్రి వనమా వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్వీ అధ్యక్షులు బత్తుల మధుచంద్, కాల్వ ప్రకాష్, పాల్వంచ బీఆర్ఎస్ రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, కొత్వాల సత్యనారాయణ, బేతంశెట్టి విజయ్, తెలంగాణ సురేష్, కుంపటి శివ, శీలం సమ్మయ్య గౌడ్, నారకట్ల రాజశేఖర్, భూక్య వీరన్న, కటారి చంద్రశేఖర్, బొల్లోరిగూడెం హర్షవర్ధన్, చందు నాయక్, నవభారత్ ఆనంద్, తెలంగాణ గిరి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, బి ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పార్టీ నాయకులతో కలిసి ఈద్గాల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను కలుస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం ల ఇళ్ల వద్దకు చేరుకుని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఎంతో పవిత్రంగా 30 రోజులపాటు దీక్షలను చేపట్టి సేవా గుణంతో ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జె కె శీను, సిలివేరి సత్యనారాయణ పరుచూరి వెంకటేశ్వరరావు,, గిన్నారపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# భూ రికార్డుల్లో మా పేరు నమోదు చేయండి

## - సీతారామ ప్రాజెక్టు ఆదివాసి నిర్వాసితులు

దమ్మపేట,ఏజెన్సీ మార్చి 31 ప్రభాతవార్త :

సీతారామ ప్రాజెక్టు పాలవాగు కాలువకు తమ వద్ద నుంచి భూములు సేకరించి, భూ రికార్డులనుంచి నష్టపరిహారం ఇవ్వకుండా తమ పేర్లు తొలగించారని తిరిగి భూ రికార్డుల్లో తమ పేరు నమోదు చేయాలని మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన ఆదివాసీలు కోరుతున్నారు. సీతారామ ప్రాజెక్టు పాలవాగు నిర్వాసితులు నష్ట పరిహారం అందలేదని జగ్గారం గ్రామంలో ఆదివాసీలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ 2019లో తమ భూములు సీతారామ ప్రాజెక్టులో అవసరమైన పాలవాగు కాలవకు అవసరమని భూ సేకరణ నిబంధనల ప్రకారం అధికారులు ఒప్పందం చేసుకున్నారన్నారు. ఒప్పందం అయిన వెంటనే రికార్డుల్లో నుంచి తమ పేర్లు తొలగించి ఇరిగేషన్ ప్రాజెక్ట్ కి నమోదు చేశారు. తమ పేర్లు రికార్డుల్లో తొలగించిన నాటి నుంచి



బ్యాంకు రుణాలు, రైతుబంధు, ఒంటి సంక్షేమ పథకాలు కోల్పోయామన్నారు. తమకు రావలసిన నష్టపరిహారం ప్రభుత్వం నేటికీ ఇవ్వలేదని, భూ సేకరణ చట్టంలోని నిబంధనల ప్రకారం ఒప్పందం రద్దయిన తక్షణం తమ పేర్లను రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వంకా ముత్యాలరావు, కారం నాగేశ్వరరావు, పాయం సీతారాములు తదిత రైతులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## - మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 ః



రాజీవ్ యువవికాస పథకం ద్వారా లోన్లు ఇప్పిస్తామని, మాకు అధికారులతో పరిచయం ఉందని కొంతమంది దళారులు నిరుద్యోగయువతకు మాయమాటలు చెబుతున్నారని, ధరఖాస్తుదారులు దళారులను నమ్మి మోసపోవద్దని మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు అన్నారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరుగుతుందన్నారు. ధరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయం మణుగూరు నందు సమర్పించాలన్నారు. ఏమైనా అనుమానాలుంటే సమాచారం కావాల్సినవారు మండల పరిషత్ కార్యాలయంలో లేదా అధికారిక హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని ఆయన కోరారు.

# కోట మైసమ్మను దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని ఖమ్మం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషనర్ కు ఈవో నల్లమోతు శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్, అర్చకులు బాచి మంచి పుల్లయ్య శర్మ సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా జాతర మహోత్సవ వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడం, భక్తులకు మెరుగైన సదుపాయాలను కల్పించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈవో శేషయ్య, సిబ్బంది కృషి పట్టుదల ను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు.



# క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం

## - క్రీడాకారులకు మొదటి బహుమతి అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో ఆదర్శ యూత్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఉగాది శుభాకాంక్షలతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. అదేవిధంగా రెండో బహుమతి అందించిన స్థానిక గ్రామపంచాయతీ సెక్రెటరీ సురేష్ , మూడో బహుమతి అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం పొట్టయ్య, ఇసం సత్యం గ్రామ పెద్దలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురి కాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని అన్నారు. క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, బొగ్గు లారీలతో ఇబ్బంది పడుతున్నాం

## - పినపాక ఎమ్మెల్యే పాయంకు రాజుపేట గ్రామస్తుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి31 ః



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజేపేట గ్రామస్తులు సోమవారం కలిశారు. ప్రతిరోజు ఇసుక, బొగ్గు లారీలు సుమారు 700వరకు గ్రామం మీదుగా వచ్చివెళుతుండడంతో దుమ్మూధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాజుపేట గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రాజుపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



# ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట,మార్చి 31 ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొండి వెర్రి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యతలో రాజీపడకుండా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అదే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం మొండి వెర్ర గ్రామ శాఖ అధ్యక్షుడు సాకిర్ పాషా ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

దమ్మపేట,ఏజెన్సీ, మార్చి 31 ప్రభాతవార్త:



రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాలో సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుంచి ఉపవాస దీక్ష ప్రారంభించి ఉపవాసం విరమించే పండుగ రంజాన్. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ పరస్పరం ప్రేమానురాగాలు పెంపొందిస్తూ, పరోపకార గుణాన్ని, సహనం, త్యాగం, కరుణ, సానుభూతి భావాలను, సమాజంలో సమానత్వం, సోదర భావం పెంపొందిస్తుందన్నారు. సమాజంలో విలువల విశృతి కోసం పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరింప చేసినందుకు దైవానికి కృతజ్ఞతలు సమర్పించుకుంటూ నమాజ్ చేయడం జరుగుతుందని ముస్లిం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో జామా మజీద్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, గౌస్, మస్తాన్, మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తలుపులమ్మ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

## - జాతరకు పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేట, రూరల్ మార్చి 31 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారు తలుపులమ్మ తల్లి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం జాతర ఆఖరి రోజు కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తజనం రావడంతో జాతర వీధులు కిక్కిరిసిపోయాయి. ఇదిలా ఉండగా అమ్మవారికి పురోహితుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు అర్చనలు చేసి ప్రత్యేక పూజలు జరిపారు.

# మోసపూరితంగా మారిన ప్రజా పాలన ప్రభుత్వం

**- సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి ఆహ్వానం**

**కారేపల్లి, మార్చి31 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పాలన పై విసుకు చెంది కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అప్పగిస్తే నేటి పాలన మోసపూరితంగా మారిందని బి జేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు సింగరేణి మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతమ్మ తల్లి ఆలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకుడు అజ్మీర బిచ్చ నాయక్ భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మేకల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు కష్టం వస్తే బిజెపి ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. కెసిఆర్ ను నమ్మి అధికారం అప్పగిస్తే బంగారు తెలంగాణ చేస్తానని నమ్మించి కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ పై కోపంతో కాంగ్రెస్ని గెలిపిస్తే ప్రజలను గెలిచిన నాటి నుంచి మోసం చేయడమే పాలనగా పెట్టుకున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాలు కాంగ్రెస్కు అప్పగిస్తే అభివృద్ధి మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో బహిరంగంగా చెప్పాలన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఓటు వేయడమే పాపం అన్న సందర్భంగా జిల్లా పరిస్థితి తయారైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కారేపల్లి లో ప్రారంభమైన చేరికలతో అడుగు పడిందన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు వచ్చి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని పార్టీ సాదరంగా ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. అనంతరం అప్పాయ గూడెం గ్రామపంచాయతీ సీనియర్ నాయకుడు బిచ్చా నాయక్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిచ్చా నాయక్ మాట్లాడుతూ అప్పాయిగూడెం గ్రామపంచాయతీ నుంచి 60 కుటుంబాలు భారతీయ జనతా పార్టీల చేరడం హర్షించదగ్గ విషయం అన్నారు. కమ్యూనిస్టుగా ప్రారంభమైన తన జీవితం క్రమశిక్షణతో కూడుకున్న రాజకీయాన్ని అలవర్చుకుందని అటువంటి సిద్ధాంతాలతో నడుస్తున్న భారతీయ జనతా



పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. 70 ఏళ్లపాటు అటు కేంద్రాన్ని ఇటు రాష్ట్రాన్ని పాలించినా కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే సంపాదించడానికి అధికారంలోకి వచ్చారా అనే విధంగా ఉందని విమర్శించారు. నేడు గ్రామాలలో కనిపిస్తున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని, రాష్ట్రాన్ని త్వరలో బిజెపి పాలిస్తుందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ఉంటేనే అభివృద్ధి సాధ్యమైందని ఈ విషయం ఇప్పటికే యావత్ దేశ ప్రజలకు అర్థమైంది అన్నారు. త్వరలో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో సింగరేణిని నియోజకవర్గంగా చేయాలని, ఈ దిశగా పార్టీ పెద్దలు అధిష్టానానికి సూచన చేయాలన్నారు. ఐకమత్యంతో సాగితే సింగరేణి మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రథమ స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్, ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, నాయకులు తురక నారాయణ, కొవ్వూరి నాగేశ్వరరావు, భూక్య సుజాత, పోదెం రామ్మూర్తి, వెంకటేశ్వరరావు, రామారావు, పాపారావు, సత్యనారాయణ, మాధవ్, రవీందర్, కార్తీక్, ప్రవీణ్, జ్యోతి, భూక్య శ్రీను, వీర నాగేశ్వరరావు, మాన్సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించండి

**- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఎనోష్ కుమార్**

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**

క్రైస్తవ సమాజం కు రక్షణ కల్పించాలని అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ రెండ్ పి.ఎనోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం లో దైవ సేవకుల సదస్సు సోమ వారం జరిగింది.ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి.ఎనోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స మాజంలో ప్రజలను సత్యమా ర్గము వైపు నడిపించుటకు సత్యాన్ని ప్రకటించే పాస్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలు కొరకు స్థలం ఇప్పించాలని, క్రిస్టియన్ మైనా ర్టీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పించా లని,నూతన మందిరాల నిర్మా ణం కొరకు నిధులు ఇవ్వాలని, క్రైస్తవులకు బిసిసి సర్టిఫికెట్ ఇవ్వాలని,అర్హత కలిగిన పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రజల కొరకు ప్రత్యేకమైన ప్రార్ధనలు నిర్వ హించారు.ప్రజలు సమాధానం, ప్రేమ కలిగి ఉండాలని ప్రత్యేక మైన ప్రార్ధనలు జరిపారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



### ఏఐసిసి మండల కమిటీ ఎన్నిక:

అసోసియేషన్ ఆఫ్ ఇండిపెం డెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) మండల అధ్యక్షులు గా నీలం విజయ రాజు, ఉపా ధ్యక్షులుగా వ్నాకుడోత్ జాన్స న్, ప్రధాన కార్యదర్శిగా యన్న మల శ్యాంసుందర్, కోశాధికారి గా సరిల్లా ఆనంద్ కుమార్, సహాయ కార్యదర్శిగా వీసం నెహె మ్యా (రాములు),ఆర్గనైజింగ్ సెక్రెటరీ వట్టం సాల్మన్, కార్య వర్గ సభ్యులుగా ఎస్.సుదర్శ న్, ఎస్.మహేష్,గౌరవ సలహా దారులుగా కొత్తగట్టు ఎలీషా, శంకర్ నాయక్ లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షుడు రెవ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ కెనడీ రాజ్, నాయకులు తెళ్లూరి సంజీవరావు,మోదుగు ఓనేసిం, కట్టా మహేష్, గరడే పల్లి జాన్,రాయల తిమోతి, పలువురు సేవకులు పాల్గొన్నా రు.

# కామేపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు**

**- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు**

**- ప్రత్యేక వంటకమైన సేమియా బంధుమిత్రులకు పంపిణీ**

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెలవంక దర్శనంతో 30రోజుల ఉపవాసాలు పూర్తి చేసుకున్న సోదరులు షవ్వాల్ నెలవంక దర్శనంతో





ఆనందోత్సాహంతో పండుగను జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఒకరికి మరొక రు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రత్యేక వంట కమైన సేమియా వంటకాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేశారు.మండల పరిధిలోని కామేపల్లి, ఊటుకూరు,ము చ్చర్ల, జాస్తిపల్లి, గోవింద్రాల, పండితాపురం, మద్దులపల్లి, పాతలింగాల, కొత్తలింగాల, పొన్నెకల్లు, కెప్టెన్ బంజర, తాళ్ళగూడెం, గోవింద్రాల బంజర, పింజరమడుగు, నెమలిపురి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద నమాజ్ను ఆచరిం చారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరు లు షేర్ ఇబ్రహీం, షేక్ సలీం, తాజుద్దీన్, ఎస్డి రహీమ్, ఖలీల్,సంషుద్దీన్, భాష, పెంటు సాహెబ్, షేక్ ఖజా, మున్నీర్, బడేమియా, రహీమ్, జావీద్, నాగుల్ మీరా,ఖాసీం, ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్ధనలు

**- భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు**

**కారేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :**



ముస్లిం సోదరుల పవిత్ర పండగ అయిన రంజాన్ సందర్భంగా 41రోజులు ఉపవాస దీక్షలు ముగించిసోమవారం జామే మజీద్ కారేపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఈద్ఉల్ఫితర్ పండుగను ఈద్గా వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరు ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, కార్యదర్శి యాకూబ్ పాషా, కోశాధికారి సర్దార్, ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్ మతిన్, మహమ్మద్ అనీఫ్, మజీద్ పాషా, మోలానా అజ్మతుల్లా, షేక్ షంషుద్దీన్, షేక్ తాజుద్దీన్, ఉద్దండుఖాన్, ఎండి యాకూబ్ అలీ, మత పెద్దలు రఫిక్ మోలానా, హఫీజ్, సలీం, అజ్మత్, అతిక్, ఫరూక్, ముబీన్, సికిందర్, తౌహీద్, హషీమ్ జాకీర్, షబీర్ తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**- ప్రత్యేక హోమాలు, పూజలు**

**కారేపల్లి మార్చి 31 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం ఉనిరికాయలవల్లి గ్రామపంచాయతీ పరిధిలో గలకోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం పవిత్ర బ్రహ్మోత్సవాల ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ వేద పండితులు కొనమంచలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో మొదటిరోజు అమ్మవారికి గణపతి పూజ పుణ్యా వచనం పంచగవ్య ప్రాసనమహా మృత్యుంజయ అమృత పాశుపతం హోమం నిర్వహించారు. ఈ పూజలలో ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించటానికి సమీప గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు .అదేవిధంగా దేవస్థానం నందు మొదటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం వీరస్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే వేణుగోపాలాచార్యులు ఆలయ వ్యవస్థకు ధర్మకర్త పర్సా పట్టాభిరామారావు గారు అర్చకసిబ్బంది పాల్గొన్నారు మొదటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని మార్గదర్శిని హై స్కూల్ ఇల్లెందు కడవెండి వేణుగోపాల్ గుప్తా దాతలు సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి కొత్తలంక కైలాస్ శర్మ ఎండోమెంట్ సిబ్బంది పరస లలిత్ సాయి పగడాల మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేంసూర్‌లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

*వేంసూర్,మార్చి 31,ప్రభాతవార్త:*



దేశవ్యాప్తంగా సోమవారం రోజున ముస్లింలందరూ రంజాన్ పండుగను ఎంతో ఆనందంతో జరుపుకున్నారు. మానవులందరికీ మార్గదర్శకమైన ఖుర్‌ఆన్ గ్రంథం ఈ రంజాన్ నెలలోనే అవతరించిందని ముస్లింలు భావిస్తారు. రంజాన్ నెల మొత్తం ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస వ్రతాలను ముస్లిం సోదరులు, సోదరీమణులు పాటిస్తారు. ఈ నెలలోనే లైలతుల్ ఖద్ర్ రాత్రి ఖురాన్ అవతరించిందని ఆరోజు రాత్రి జాగారాలతో మరియు ఎంతో భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ను ఆరాధిస్తారు. ఆ రాత్రిని వేయి నెలల కంటే ఘనమైన రేయిగా ముస్లింలు భావిస్తారు. వేంసూర్ ఈద్గాహ్ లో ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం తమ మిత్రులతో అలింగణం చేసుకొని, పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని, మిఠాయిలు తినిపించుకున్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### - ఈదుల్ ఫితర్ ప్రార్థనల్లో పాల్గొన్న దయానంద్

*కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త:*



కల్లూరు పట్టణంలో గల ఈద్గా మసీద్ లో సోమవారం ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలా ముస్లిం కుటుంబ సోదరులకు, సోదరిమణులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది అని తెలిపారు. కల్లూరులో త్వరలో షాదీ ఖానా పూర్తి చేస్తాం అని తెలిపారు.. కల్లూరు మండలం లో అన్ని సమస్యలు పూర్తి చేస్తాము అని తెలిపారు. రాష్ట్ర మంత్రి బట్టి తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు పట్టణం, మండలం ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

*కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, లింగాల గ్రామానికి చెందిన మునిగంటి ప్రసాద్ దుర్గ భవాని ల కుమార్తె చి. యశ్విత కృష్ణ ఓణిల అలంకరణ వేడుకలో, కుమారుడు చి. శ్రీ రేవంత్ కృష్ణ పంచల వేడుకలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్

*సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :*



సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్ ) ఆధ్వర్యంలో అయ్యగారి పేటలో సోమవారం డిసిసిబి డైరెక్టర్ సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం కు గ్రేడ్ ఏకు రూ2,320 రూపాయలు కామన్ గ్రేడ్ కు రూ 2300 రూపాయలు మద్దతు ధర రైతులకు ఇవ్వనున్నట్లు కృష్ణయ్య తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని రైతులకు కృష్ణయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సతీష్ కుమార్ ఆఫీస్ సిబ్బంది విజయ్ కుమార్, సతీష్, రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సుబ్బారావు దశదినకర్మకు హాజరైన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే

*సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :*



రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అనుచరుడు గోపి మేనమామ ఉప్పలపాటి సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. ఏంసూరు మండలం దూళ్ల కొత్తూరు గ్రామంలో ఆయన స్వగృహంలో సుబ్బారావు దర్శన కర్మ సోమవారం జరగగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మంత్రి సహచరులు గోపిని సుబ్బారావు మృతి పట్ల మంత్రి తుమ్మల ఎమ్మెల్యే మట్ట రాగమయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబీకులను పరామర్శించే ప్రగాఢ సానుభూతి నీ మంత్రి, ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట పార్టీ ప్రముఖులు బండి గురునాథరెడ్డి చల్లగుండ్ల నరసింహారావు వెల్ది జగన్మోహన్రావు చంద్రశేఖర్ రెడ్డి, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.



## పసుమర్తిని పరామర్శించిన మట్టా దయానంద్

*కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త*



వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న కల్లూరు మేజర్ గ్రామం, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావును సోమవారం వారి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరామర్శించిచారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సత్తుపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

*సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :*



ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సత్తుపల్లి పట్టణంలోని ముస్లిం సోదరులు కలుసుకొని ఈద్‌ఉల్ ఫితర్ సందర్భంగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కుమారుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ లు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కటికఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ సోదర భావంతో ఐక్యత పెంపొందిస్తాయని వారన్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్ జవహర్ నగర్ ఎన్టీఆర్ నగర్ రాజీవ్ కాలనీ తదితర పురవీధుల్లోని ముస్లింల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే దంపతులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ లు వారికి శుభాకాంక్షలు తెలిపి అల్లా సంతోషంగా ప్రజల్ని కాపాడాలని వారు ప్రార్థించారు. వారితోపాటు కమల్ పాషా గ్రాండ్ మోలాలి చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి గాదే చెన్నారావు పింగళి శామ్యూల్ తదితరులు ఉన్నారు.

## సత్యం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

*సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు మాజీ జెడ్పిటిసి గాదే సత్యం ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో నివాసం ఉంటున్న ఆయన స్వగృహానికి సోమవారంవెళ్లి సత్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సత్యంతో ఉన్న రాజకీయ సుదీర్ఘ అనుబంధాన్ని అనుభవాన్ని కొద్దిసేపు వారు నెమరు వేసుకున్నారు. అనంతరం పట్టణంలోని శ్రీనివాస టాకీస్ వీధికి చెందిన ఖమ్మంపాటి మల్లికార్జున రావు తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా వారి స్వగ్రాహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారితో బి ఆర్ ఎస్ నేతలు కూసం పుడి మహేష్ కొత్తూరు ఉమామహేశ్వర రావు వల్లభనేని పవన్ మల్లూరు అంకమ్మరాజు షేక్ షాంద్ పాషా అద్దంకి అనీలు షేక్ రఫీ పర్వతనేని వేణు వినుకొండ వెంకటేశ్వరరావు యాగంటి శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# ఘనంగా రంజాన్ పర్వదినోత్సవం

*నేలకొండపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):* రంజాన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు ముస్లీమ్ సోదరులు రంజాన్ పర్వదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లీమ్ సోదరులు సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం, ముస్లీమ్ సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆతర్వాత, బంధువులను, స్నేహితులను తమ ఇళ్ళకు ఆహ్వానించి సేమియా పాయసంను అందచేసారు. ఈ నమాజ్ ప్రార్ధనా కార్యక్రమంలో ముస్లీమ్



సోదరులు ఎండి మహబూబ్‌అలీ, ఎస్‌కే.సుభాన్‌మియా, ఎస్‌కే.అబ్దుల్‌సత్తార్, షాకీర్, అబ్దుల్, రహీమ్, బారీ, జమాల్‌పాషా, ఎండి వాజిద్, జాకీర్, జహీర్, అబ్దుల్‌నబీ, ఎస్‌కే.షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



అలాగే, బోదులబండ, చెరువుమాదారం, రాజేశ్వరపురం తదితర గ్రామాలలో ముస్లీమ్ సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొర్లగూడెం, బోదులబండ, నేలకొండపల్లి గ్రామాలలో ముస్లీమ్ సోదరులు నిర్వహించిన రంజాన్ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నేలకొండపల్లి, బోదులబండ గ్రామాల నందు జరిగిన రంజాన్ వేడుకలలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పాల్గొని ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా



అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, గుండా బ్రహ్మం, షేక్.సుభాన్‌మియా, సీతారాములు, బోదుల్, నాగుల్‌పాషా, కొత్తపల్లి సుబ్బయ్య, యడవల్లి నాగరాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్లచెరువులో అ'పూర్వ' సమ్మేళనం..

## 25 సంవత్సరాల తర్వాత కలిసిన క్లాస్ మెంట్స్

*కూసుమంచి, (ప్రభాతవార్త) :* పాతికేళ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాతకేళ్ళ తర్వాత మళ్లీ ఒక వేదికద్వారా కలిశారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో చదువుకున్న 2000 2001 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను సోమవారం జీళ్ళచెర్వు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరి దారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 20002001 బ్యాచ్ కి చెందిన విద్యార్థి ఐ నరేష్, కృష్ణకుమారి, రాజీవ్, శ్రీనివాసరావు, వీరభద్రం, వీర రాఘవులు, రాంగోపాల్, వెంకటేశ్వర్లు, అనిత, సరస్వతి, విక్రమ్, దేవేందర్, సైదులు మరి కొంతమంది



స్నేహితుల సహకారంతో తమ బాల్య మిత్రులు ఇప్పుడు ఎక్కడెక్కడ ఉన్నారో కొంతమంది వివరాలు సేకరించి వారికి వర్తమానం పంపి సోమవారం జీళ్ళ చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆనాటి రోజుల గురించి ఒక్కొక్కరుగా వారికున్న జ్ఞాపకాలను స్టేజిపై తమ మిత్రులతో పంచుకున్నారు. 4 గురు స్నేహితులు విదేశాలలో స్థిరపడ్డారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన రాజయ్య,, సీతారాములు, వీరస్వామి, సుజాత, అనిత, లలిత, పద్మ, శ్రీనివాసరావు గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం చేసిన తమ సహ విద్యార్థిను లను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఈ వీరబాబు, గోపయ్య, ఎన్ సత్యనారాయణ, రాంబాబు, చంద్రశేఖర్, రంగయ్య, వెంకన్న, డి సైదులు, కనకదుర్గ, సునీత, ఉపేంద్రమ్మ, శైలజ, సంధ్య, భరత్, అప్పారావు, సుధాకర్, టి నరేష్, ఎన్. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 'ఈద్ ఉల్ ఫితర్..'

*కూసుమంచి, మార్చి 31 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షి ంచారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు



నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం

## ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంట్రాక్టర్

*చండూరు,31మార్చి,(ప్రభాతవార్త):* నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన మునుగోడు ముద్దుబిడ్డ,కామ్రేడ్ నెల్లికంటి సత్యంను ఆయన నివాసంలో సోమవారం కాంట్రాక్టర్ కర్నాటి సైదులు,సామాజిక కార్యకర్త కొమ్ము గణేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.





## భక్తరామదాసు మందిరాన్ని సందర్శించిన చెన్నై భక్తబృందం



*నేలకొండపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు సోమవారం చెన్నైకు చెందిన భక్తబృందం సందర్శించి భక్తరామదాసు కీర్తనలను ఆలపిస్తూ భజనలు చేసారు. భక్తరామదాసు ధ్యాన మందిరంలో భజనలు, భక్తరామదాసు కీర్తనలు ఆలపించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు. ఇక్కడి పవిత్రమైన వాతావరణం భక్తి భావాన్ని మరింత పెంచుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ముస్లింల ర్యాలీ



*కూసుమంచి, మార్చి 31 (ప్రభాతవార్త) :* వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించాలనే ప్రతిపాదన రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తుందని, ఇది మత స్వేచ్ఛకు విరుద్ధమని వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం ముస్లింలు ద్విచక్ర వాహన ర్యాలీతో నిరసనను తెలియజేశారు. ఆసిఫ్ పాషా మాట్లాడుతూ కేంద్రం వక్ఫ్ బిల్లు సవరణ పేరుతో వక్ఫ్ ఆస్తులపై కన్నేయ్యడాన్ని నిరసిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ముస్లింలు నిరసనలు చేస్తున్నారని ఇక్కడ కూడా నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కేవలం నినాదం లాగానే ఉందని ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని అన్నారు. ముస్లింల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం, వారిని అణగదొక్కడం కేంద్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ఈద్ ప్రార్ధన అనంతరం ముస్లిం సోదరులు పాలేరు నుంచి కూసుమంచి వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు

## వీధికుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు

*నేలకొండపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త) :* రాయగూడెం గ్రామంలో సోమవారం వీధి కుక్కలు దాడి చేయడంతో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. చింజారులు జాహ్నవి, వేదనలు తమ ఇంటి ముందు ఆడుకుంటుండగా ఒక్కసారిగా ఓ వీధికుక్క వారిపై దాడి చేసింది. కుక్క దాడిని గమనించిన స్థానికులు పిల్లలను రక్షి ంచేందుకు పరుగున వచ్చి కుక్కను తరిమివేశారు. అయితే అప్పటికే చిన్నారులపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన చిన్నారులను హుటాహుటిన నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం చిన్నారులను మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారుల గాయాలు చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. గ్రామస్తులు వీధికుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో గల ఈద్గాలో ముస్లింల రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ పండుగకు ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్ష చేస్తూ అల్లాను మనస్ఫూర్తిగా స్మరించుకుంటారన్నారు. నెలరోజుల పాటు ఉపవాస ప్రార్థనలు చేస్తూ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు రాష్ట్ర మరియు దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం గురువులు, ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, ఏటుకూరి సుధాకర్, సిపిఐ పార్టీ మండల నాయకులు గౌస్ పాషా, షేక్ జానీ మియా తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**

మండలంలో ఘనంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత 30 రోజుల నుండి కఠోర ఉపవాస దీక్షల అనంతరం సోమవా రంతో ముగించారు. తల్లాడ, మల్లారం, అన్నారుగూడెం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, నూతనకల్, మిట్టపల్లి, పినపాక, వెంకటాపురం, కుర్నవల్లి, కలకొడిమి, బస్వాపురం మసీద్‌లో ప్రార్థనలు నిర్వహించారు. కలకొడిమలో మండల బిజేపి అధ్యక్షుడు సింగీతం సాయిచంద్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## రాహుల్‌ను సన్మానించిన తల్లాడ నాయకులు



**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**

గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన చింతా రాహుల్‌ను సోమవారం మల్లారం గ్రామంలో ఎండి. బహదూర్ ఇంట్లో మండల నాయకులు ఘనంగా సన్మానించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మల్టీజోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంక్ రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పి స్థాయి ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రి నరసింహారావు, నున్నా శ్రీనివాసరావు, తవిడిశెట్టి యుగంధర్, రెడ్డి, నున్నా శ్రీనివాసరావు, కేసరి వెంకటరెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఎండి.బహదూర్ పాల్గొని సన్మానించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎస్సై



**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనుమడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్‌రెడ్డి అన్నప్రాశన వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైనీ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. సన్మానించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి. బహదూర్, చలపతి గౌడ్, నాయకులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సండ్ర:

శ్రీకర్‌రెడ్డిని మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను, పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుండేటి వీరారెడ్డి, ఎర్రి నరసింహారావు, వేమిశెట్టి నాగన్నలు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ ప్రగతికి ముందు అడుగు: నున్నా



**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:**

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో ఓ ఫంక్షన్ హాల్ లో సోమవారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ హాజరైనారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంపదను దుర్వినియోగం కాకుండా చూడటం కోసం అధికారుల సమయ పాలన వృధా కాకుండా ఉండటం కోసం దేశం ఆర్థికంగా బలపడటం పరిపాలనపై దృష్టి పెట్టడం కోసం భావితరాల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం కోసం దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానాన్ని దేశంలో అమలు చేయడం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేయడం జరిగింది ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు దేశానికి దేశ భవిష్యత్తుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ చాలా అవసరం అని నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని దానివల్ల జరిగే ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది నేషన్ ఫస్ట్ అనే నినాదంతోటి భారతీయ జనతా పార్టీ పాలన ఉంటుంది కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుందని దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని గతంలో అనేక సందర్భాల్లో జరిగిన ఎన్నికల్లో స్పష్టం అయింది కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీన్ని అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ విషయాలను గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలని సమాజాన్ని చైతన్య పరచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నున్నా రవికుమార్ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఉంచాలని కిలో బియ్యానికి 40 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రైతు వ్యతిరేక మహిళ ల కు వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందని దానికోసం పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో బట్టు నాగరాజు కోటమర్తి సుదర్శన్ వీరవెల్లి లక్ష్మయ్య కన్నీటి కోటయ్య జాటోత్ మధు బాన్య నాయక్ కిషన్ నాయక్ ఏలూరు కిరణ్ అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

## గ్రూప్ 1కు ఎంపికైన సుస్మితను అభినందించిన నాయకులు





**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**

తల్లాడకు చెందిన గోపిశెట్టి సుశ్మిత ఆదివారం గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపిక కావడం పట్ల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గువ్వల రామిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డిలు సుశ్మిత ఇంటికి వెళ్ళి సన్మానించి, స్వీట్లు తినిపించారు.

సుశ్మిత ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపిక కాగా జెఎన్‌టీయూలో విధులు నిర్వహిస్తుంది. తాజాగా మార్కులు ప్రకటించ డంతో సుస్మితకు 464.5 మార్కులు రావడంతో పలువురు సుస్మిత తల్లిదండ్రులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సరికొండ అప్పలరాజు, కస్తూరి రాజ్, దుండేటి కేశవరెడ్డి పాల్గొ న్నారు. తన కుమార్తె పడ్డ శ్రమకు ఫలితం దక్కిందని సుస్మిత తండ్రి గోపిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.

# రంజాన్ అలీ ఇంట్లో రంజాన్ వేడుకలు



**కూసుమంచి, మార్చి 31 (ప్రభాతవార్త) :**

మండలంలోని ఓ పత్రికకు జర్నలిస్ట్ గా పనిచేస్తున్న మహ్మద్ రంజాన్ అలీ ఇంట్లో సోమవారంరంజాన్‌వేడుకలనుఘనంగా జరుపుకున్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అలీ ఇంటికి వెళ్ళి రంజాన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగకు తనను ఆహ్వానించిన వారి ఇంటికి వెళ్లిన ఆయన వారు ఇచ్చిన విందు ఆరగించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. రాయల నాగేశ్వరరావు, తుంబురు దయాకర్ రెడ్డి ని రంజాన్ అలీ సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారీ వీరభద్రం, సత్యానారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందా

**కూసుమంచి, మార్చి 31 (ప్రభాతవార్త) :**

కూసుమంచిలో బీఆర్ఎస్ మండలం ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా ఇంట్లో రంజాన్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై శుభా కాంక్షలు తెలియజేశారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ఉపవాసాలతో సహనం, త్యాగం అలవడుతుందని తెలిపారు. పండుగను ముస్లిం సోదరసోదరీమణులంతా గొప్పగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గస్థాయి నాయ కులు, మండల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ సర్పం చులు, మాజీ ప్రజాప్రతి నిధులు, పాల్గొన్నారు.

